మధ్య తరగతి గృహిణులను మోసంచేసే అధమ తరగతి వ్యాపారాలుంటాయ్! ఆడవాళ్ళూ జాగ్రత్త!

"అమ్మాయి ఇంట్లో లేదా వాయనా?"

అన్న మాటలతో అప్పటివరకు పేపరు చదవడంలో నిమగ్నుడైన సారథి తలఎత్తి ఎదురుగా వున్న మీనాక్షమ్మగారిని చూసి. "ఆఁ వున్నదండి. లోపలికి వెళ్ళండి" అని అంటూండగానే, "అమ్మాయ్" అంటూ రాకెట్‌లాగ వెళ్ళిపోతున్న మీనాక్షమ్మను చూసి. "ఈ ఆడవాళ్ళకు వున్న రోగమే ఇది. ప్రశ్న అడిగి సమాధానం వినకుండానే పోతారు" అంటూ మనస్సులో గొణుక్కొని మళ్ళీ పేపరు చదవటంలో నిమగ్నమయ్యాడు. కాని, మనస్సు దానిమీద నిలవడంలేదు. దానికి కారణం మీనాక్షమ్మగారి యీ ఆకస్మిక దర్శనం.

అసలు మీనాక్షమ్మగారంటే ఆ వీధి వీధికి. ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో. ఆవిడ యే రోజు ఏ ఇంట్లో దర్శనమిస్తే ఆరోజు ఆ ఇంటివాని తాడు పుటుక్కున తెగిందే. ఆ వూళ్ళోకి క్రొత్త విషయం ఏది వచ్చినా ముందు ఆ సంగతి అందరికీ జారవేసి. తద్వారా ఆ కుటుంబ స్త్రీలను వారివారి భర్తలమీద, లేదా కొడుకులపైన పురిగొల్పి వారిచేత ఆ వస్తువునుగాని. ప్రదర్శననుగాని వెళ్ళి చూసి వీలైతే కొని వచ్చేటంతవరకు తను నిద్రపోదు. ఎదుటివారిని నిద్రపోనివ్వదు. ఈ విషయాన్ని ఆలోచిస్తూనే ఒక చెవి వంటయింటివైపు వేసి వుంచాడు సారథి. ఏమైనా రాబోయే ప్రళయానికి కావలసిన సామగ్రి సిద్ధం చేసుకుందామని. కాని లోపల జరిగే సంభాషణలు వినిపించకుండా ఈ పిల్లలగోల ఒకటి కాని మధ్య మధ్య మాటలు వినిపిస్తున్నాయి 'ఏదోపిల్లాజెల్లా గలదానివి. మంచి ఛాన్సే అమ్మాయ్' మీనాక్షమ్మ గొంతుక. "నిజమే ననుకోండి పిన్నిగారూ వారేమంటారో, అసలే నెలాఖరు రోజులు." అని శ్రీమతి వంతపాట.

సంగతి, సందర్భం అర్థంగాకపోయినా యీ నెలాఖరి రోజుల్లో యేదో కొంప మీదకు తీసుకొని వచ్చిందిరా భగవంతుడా అనుకొని, ఈజీ చైర్లో వెనక్కు వాలి 'ఏదీగతి నాకు'అన్న కృతిని సాధనచేస్తూ మీనాక్షమ్మగారి నిష్క్రమణకు ఎదురు చూస్తున్నాడు. ఇంతలో "వెళ్ళొస్తానే అమ్మాయ్. సాయంత్రం రెడీగా వుండు" అంటూ గుమ్మం దాటింది మీనాక్షమ్మగారు.


అప్పుడే తొమ్మిదైంది. ఆఫీసుకు వెళ్ళాలని స్నానానికి బయలుదేరాడు తుండు భుజాన వేసుకొని పార్థసారథి.

"ఎక్కడికీ స్నానానికా, కాస్త వుండండి వేణ్ణీళ్ళు బయట పెడుతున్నా" అని శ్రీమతి హుకుం జారీ చేసింది. ఎప్పుడైనా మరీ చలిగావుండి కాసిని వేణ్ణీళ్ళు పెట్టు లక్ష్మీ అంటేనే. "ఈ పిల్లాజల్లతో యెక్కడ కుదురుతుందండీ. తొమ్మిదింటికల్లా అన్నీ కావాలి. కనీసం చంటిదాన్నయినా మీరు చూస్తూ వుంటారా అంటే అదీ లేదూ. వాళ్ళతోనే నాకు తీరకుండా వుంటే నీళ్ళు. పాలు కూడా యెక్కడండీ" అంటూ స్నానంచేసి వచ్చేదాకా నిలయవిద్వాంసుని లయవిన్యాసంలాగ చిటపటమంటూనే వుండేది. అటువంటిది ఈ రోజు మీనాక్షమ్మ వేసిన చిటా-ద్వారా మనకు వేణ్ణీళ్ళు ప్రాప్తించాయి. అనుకుంటూనే మీనాక్షమ్మకి మనసులో కృతజ్ఞత తెల్పుకున్నాడు. స్నానం చేసి వచ్చాక రోజూ వుండే- "రాముడికి కాస్త లాగువేసి బెల్టు పెట్టండి. చంటిదాని ముక్కు ఆ టవలుతో కాస్త తుడవండి. ఆ పీట. మంచినీళ్ళు కాస్త పెట్టుకోండి బాబు. తాలింపు మాడుతోంది" అనే మాటలు వినిపించకపోవడంతో వంటింట్లోకి తొంగి చూశాడు సారథి. ఆశ్చర్యం! మాయాబజార్ సినిమాలోలా అంతా రెడీ. సరేనని భోజనానికి కూర్చున్నాడు. అన్నం వడ్డిసూ-

"మీ కిష్టమని గుత్తివంకాయ కూర వండానండి...."

పొంగిపోతే డేంజర్ అని "ఆ సంగతి కనిపిస్తూనే వున్నదిగా" అన్నాడు సారథి వీలైనంత సీరియస్‌గా-


"పాపం మీనాక్షమ్మగారిని చూస్తుంటే నాకు భలే యిదిగా వుంటుందండి. ఈ వీధిలో అందరికీ ఎప్పుడూ ఏదోలాగా సహాయపడాలనే చూస్తూ వుంటుందండీ. లేకపోతే ప్రొద్దుటనే అంతదూరం నుండి నా కోసం వచ్చారు చూడండి...." అంటూ ఉపోద్ఘాతం మొదలుపెట్టింది.



"ఇంకేం. ప్రతి సంవత్సరం విశిష్టమైన సేవ చేసినవారికి నోబుల్ బహుమతులు ఇసున్నట్లే నీవు కూడా....లక్ష్మీ ప్రైజ్ అని మీ మినాక్షమ్మకివ్వు."

"ఆఁ మీరు మరీనండీ" అంటూ ఆవ కాయ కారం వేస్తూ మళ్ళా మొదలు పెట్టింది. "ఏమండీ! మెయిన్ బజారులో ఏదో హుండీ అని లక్కీ స్కీములాంటిది పెట్టారటగా."

"మెయిన్ బజారో హుండీ పెట్టారో, మాయబజార్లోకి డూండీ వచ్చాడో ఎవడి



# హుండీ

వి. బాలకేశవులు

క్కావాలి? మి మీనాక్షమ్మ గారులాంటి వాళ్ళకుకాక."

"ఎందుకండీ ఆవిడంటే అంత కోపం? మెయిన్ బజారులో ఆ హుండీలో 15 రూపాయలు పెట్టిగనుక ఒక్క టిక్కెట్టు కొంటే 50 రూపాయల స్టీలు సామాను యిస్తారుటండీ" అంటూ అసలు విషయం బయట పెట్టింది.

"ఓసి వెర్రి మొహమా! 15 రూపాయలకు 50 రూపాయల సామాను యివ్వడానికి వాడేం దానకర్ణుడా. లేదా వాళ్ళ తాతలు కూడబెటింది అనుభవించలేక మీనాక్షమ్మ లాంటి వాళ్ళకి భాగం యిద్దా మనుకొంటున్నాడా" అంటూ చెప్పుకుపోతున్న సారథి మాటల కడ్డు తగిలి. మీకు తెలియదులెండి మినాక్షమ్మ గారంతా డిటైల్ గా చెప్పారు ఒక చీటి కడితే మూడుచీట్లు యిస్తాడట. వాటిని మళ్ళా ముగ్గురకు మనం అమ్మాలి. మనం అమ్మిన ముగ్గురు వాడికి డబ్బు కట్టగానే ఒక పదిహేను రోజులలో మనకు 50 రూపాయలవస్తువులువస్తాయ్." అంటూ చెప్పుకు పోతోంది లక్ష్మి. ఆ గొడవ పట్టించుకోకుండా తోడు పెరుగుతో ఆవ కాయ జతచేసి తద్వారా వచ్చిన మధురానుభూతి చెందుతున్న సారథిని చూసి "యేమండీ వింటున్నారా చెప్పేది?" అంటూ ఒక ప్రశ్న అడిగి సారథిని మళ్ళా ఈ లోకంలోకి తీసుకొచ్చింది చెయ్యి కడుక్కుంటున్న సారథిని చూస్తూ "ఏమండీ! ఓ ముప్పై రూపాయలువుంటే చూడండి కడదాం. వందరూపాయల సామాను వస్తుంది." అందిలక్ష్మి "లక్ష్మి నీవుకూడా బోల్తాపడతావేమిటి ఆ మీనాక్షమ్మ తన టిక్కెట్టు నీకు అంటగట్ట టానికి చూస్తుందేకానీ యెవడిస్తాడే" అన్నాడు. టవల్ కు చేయి తుడుచుకుంటూ. సావిట్లోకి వస్తున్న సారధి. "చాలామంది కిచ్చాడుటండీ. మొన్న పంపు దగ్గర అందరూ అనుకొన్నారుకూడా." "చూడు లక్ష్మి, యిదా నెలాఖరు. ముప్పై రూపాయలు చూస్తూ చూస్తూ యిలా ఖర్చు చేయడం నాకు యిష్టంలేదు."

"పోనీ మీరు పండక్కి చీరకనియిచ్చిన దానిలో తీసుకొంటానండీ. ఏదో వున్న చీరలు యిప్పుడు సరిపోతాయి. అయినా చీర అయితే ఒక సంవత్సరం కడతానేమో కాని. యీ వస్తువులైతే జీవితాంతం వాడుకోవచ్చు ఏమంటారు." అని తాంబూలం చేతికిస్తూ ఆఖరి చిట్కా వుపయోగించింది లక్ష్మి.

"అయినా మొన్న చీరలు లేవని అంత గొడవచేశావ్! ఇప్పుడు ఏదో సర్దుకోడానికి ఎక్కడ నుండి వచ్చాయే. ఆ....దేనికైనా మీ ఆడవాళ్ళు సమర్థులు. అందుకే రాజ్యాలు ఏలారు రాకెట్లుతోలుతున్నారు." అంటూ బూటులేసుముడివేసుకుంటూ "నీ యిషం వచ్చినట్లు చెయ్యి. కానీ మళ్ళా పండక్కి చీర, గీరా అన్నావాచూసుకో." అంటూ బుగ్గమీద చిటికవేసి ఆఫీసుకు బయలుదేరి వెళ్ళిపోయాడు సారథి.

సాయంత్రం యింటికి రాగానే చిరునవ్వుతో కాఫీ అందిస్తూ "మధ్యాహ్నం

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!


"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలనైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
GAUTAM CHIKITSALAYA (S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స ...లదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010.

SUVARNA

వెళ్ళి కట్టి వచ్చానండీ. మీనాక్షమ్మగారే నా టిక్కెట్లుకూడా అమ్మి పెడతానన్నారు. ఓ పళ్ళెం, రెండు చిన్న కూజాబిందెలు, ఒక మరచెంబు, నాలుగు గ్లాసులు, ఒక క్యారేజీకి కట్టానండీ. అట్లానే చూస్తూ వుండండి. అరే! లక్ష్మి నువ్వు అన్నంత పని చేశావ్ అని మీరే అంటారు. అసలు వెధవది డబ్బు చేతిలో లేదుకానీండి ఇంకో ముప్పై కూడా కట్టే దాన్ని.. అంటూ అందించిన కాఫీ గ్లాసు ఖాళీ అయ్యేదాకా చెపుతూనే వుంది.

"బ్రతికించింది మీ మీనాక్షమ్మ. లేకపోతే ఆ టిక్కెట్టు చేతపుచ్చుకొని బజారులో లాటరీ టిక్కెట్లు అమ్మేవాడిలాగ నేను తయారవ్వవలసివచ్చేది. ఇంట్లో ఈ ఆడవాళ్లు చేసిన యీ వెధవపనికి బజార్లో తిరిగి ఆ నారాయణరావుగాడు, ఆ రమేష్‌గాడు ఆ టిక్కెట్లు అంటగట్టలేక చస్తున్నారు." అంటూ అప్పుడే తీసుకొచ్చిన వీక్లీ చూట్టంలో మునిగిపోయాడు.

* * *

రోజులు గడుస్తున్న కొద్దీ వూరు వూరంతా ఆ హుండీ మయమైపోయింది. వంపులదగ్గర, కాఫీ హోటల్స్‌లో, సినిమా హాలు క్యూలల్లో, ఇందుగల డందులేదని సందేహంబు వలదు. హుండీ నామంబు అన్నట్లు ఒకటేగోల. తెలివితేటలు కల వాళ్ళు తెలియని వారికి టిక్కెట్లను అంటగడుతున్నారు. అంటగట్టించుకున్నవారు మరల తమలాంటి వారికోసం వీధిన పడుతున్నారు.

* * *

ఆ రోజు, లక్ష్మి వాళ్ళతోసహా అనేక వందలమందికి వస్తువులు యివ్వవలసిన రోజు. ఆడవాళ్ళంతా తెల్లవారు ఝామున మూడుగంటలకే లేచి పనులన్నీ కావించుకొని ఏడుగంటలకల్లా హుండీ వున్న మెయిన్ బజారుకి వెళ్ళాలని నడుములు బిగగ్గొట్టుకొని పని చేసుకొంటున్నారు. అందులో అది ఆదివారం. ఈ ఆదివారం వచ్చిందంటే సారధి 9 గంటలకు నిద్ర లేస్తాడు. లక్ష్మికి కూడా తెలుసు ముందుగా గనక లేపితే పడే అక్షింతల సంగతి. అయినా తప్పలేదు. ఆ వార్త మరి అట్లాంటిది. ఎట్లాగైతేనేం ధైర్యం చేసి హడావుడిగా "ఏమండీ, ఏమండీ, కొంచెం లేవండీ." అంటూ ప్రాధేయపూర్వకంగా వినిపిస్తున్న గొంతు లక్ష్మిదని గ్రహించి "ఏం? పొద్దున్నే ఏం కొంప మునిగింది. ఆదివారం పూట కూడా.." అంటూ కళ్ళు తెరచి లక్ష్మి ముఖంలోకి చూసిన సారధికి ఆవిడపడే ఆదుర్దాకు కారణం తెలియక "ఏమైంది" అన్నాడు ఆవులిస్తూ. "ఏం లేదండీ. ఇప్పుడే మీనాక్షమ్మగారు వచ్చారు. వాడు లేడండీ. వాడు మీరన్నట్లు అందరినీ ముంచిపారేశాడుటండీ."

"ఎవడే వాడు? ఓ మీ హుండీనా, అమ్మయ్యా! సగంపీడా వదిలింది" అంటూ ప్రక్కకు వత్తిగిలి పడుకొన్న సారధినిచూస్తూ చికాకుగా, "అదేమిటండీ ముప్పై రూపాయలకు చూస్తూ చూస్తూ నీళ్ళు వదులుకుంటామా? మీనాక్షమ్మగారి భర్త ముందు వెళ్ళాడట. అక్కడ యెవరికి అందినది వారు తెచ్చుకుంటున్నారని చెప్పారు. మీరు కూడా కాస్త వెళ్ళండి, యిదిగో టిక్కెట్టు.." అంటూ సారధికి యివ్వబోయింది టిక్కెట్టును.

"నేను ఆ రోజే చెప్పా. యిట్లాంటిదేదో జరుగుతుందని. ఆ పొరుగింటి మీనాక్షమ్మ ముందు. నామాటకు విలువలేకుండా చేశావ్. నేను చచ్చినా అక్కడికి వెళ్ళను. అయినా మీ హీరోగారు వుందిగా మీనాక్షమ్మ. ఆవిడ్ని వెంటబెట్టుకొని వెళ్ళు" అంటూ మళ్ళా దుప్పటి ముసుగు పెడుతున్న సారధి పక్కలో పాపను పడుకోబెట్టి-

"అయితే దీన్ని, బాబును చూస్తూ వుండండి, నేనూ, ఆవిడ వెళ్ళి కనుక్కొస్తాం. ఇల్లు జాగ్రత్త. మీ జేబులో చిల్లర డబ్బులు రిక్షాకు తీసుకొని వెడుతున్నా" అంటూ హడావుడిగా వెళ్ళిపోతున్న లక్ష్మిని చూసి-

"సరే, పోయినవాడికి ఈ రిక్షా డబ్బులు వడ్డీయా యింకా వాడికెంత ప్రాప్తమో? కానీ" అంటూ ఆదివారంపూట యిదేంఖర్మ నాయనా అనుకుంటూ లేచి, బాబిగాడి ముఖం కడిగి, కాఫీ తాగి, యింకా ఆవిడ తెచ్చే సామానులకు యెదురు చూస్తూ వసారాలో పాప నాడిస్తున్నాడు సారధి. ఆరు గంటలకు వెళ్ళిన మనిషి తొమ్మిదింటిదాకా కూడా జాడలేదేమాఅని ఆలోచిస్తూ వుంటే యింతలో రిక్షాలోంచి చమటతో, జిడ్డు వోడుతున్న ముఖంతో వీధిగేటు దాటి లోపలకు వస్తున్న లక్ష్మిని చూడగానే జరిగిన విషయం అర్థం అయింది. అయినా ఇంకా వుడికించాలని,.. "అరే బాబూ, ఆ సామాన్లు అమ్మకి తోడుపట్టి ఇంట్లో పెట్టరా. ఇదిగో పాపా! చిన్న చిన్న కూజా బిందెలు వున్నాయే అవి మీకోసమే. మీ అమ్మ ఎంత త్యాగంచేసి కొందనుకున్నావ్." అంటూవున్న సారధి దగ్గరకు వచ్చి కళ్ళనిండా నీళ్లు నింపుకొని.. "ఏమండీ వాడు రాత్రి పారిపోయాడటండీ. ఎవరికి అందినవి వారు పట్టుకుపోయారట. అసలు టిక్కెట్లు కొన్నవారికేం మిగలలేదు" అంటూ వాపోయింది. పాపం సారధి మనస్సు చివుక్కుమంది. లక్ష్మి కళ్ళలో

నీళ్లు అతను చూడలేదు. అది అతని బలహీనత

"లక్ష్మీ! డబ్బు పోయినందుకు నే బాధ పడటం లేదు ఒక నిజం నీవు అనుభవ పూర్వకంగా తెలుసుకోగలిగావు. వాడు ముందు నలుగురికి యెడ్వర్టయిజ్‌మెంటు కోసం వస్తువులు పంచి పెట్టాడు. నీలాంటి అనేక వందలమంది వాడి వలలో పడ్డారు. వాడు యిరవై ముప్పైవేలు ప్రోగుచేసుకొని పుడాయించాడు." లక్ష్మిని వోదార్చాడు.

తెల్లవారితే ఉగాది పండుగ. చుట్టుప్రక్కల వారందరూ తాము పండక్కి కొన్న చీరలు చూపిస్తున్నారు. వాటిని చూసి లక్ష్మి ప్రాణం వుసూరంది. ఆ ముప్పై రూపాయ లుంటే ఏదో ఓ చీరె కొనుక్కునేదాన్ని. అని ఆలోచిస్తూ అటా వసారాలో కూర్చున్న లక్ష్మి. పిల్లలువచ్చిన హడావుడికి మళ్ళీ ఈ ప్రపంచంలోకి వచ్చింది. బాబు వచ్చి "అమ్మా యివిగో బట్టలు. నావి. చెల్లివి. నాన్నారు చెల్లికి బూటుకూడా కొన్నారమ్మా" అంటూ తను తెచ్చిన పాకెట్టును విప్పి తల్లికి చూపిస్తున్నాడు. పాపను యెత్తుకొని వెనక వస్తున్న సారధి. 'ఏం లక్ష్మి యెట్లావున్నాయ్ బట్టలు' అంటూ పాపని లక్ష్మికందించాడు 'బాగానే వున్నాయండీ. ఆ చేతిలో పాకెట్టు యేమిటండీ. ఓ! పండక్కని మీరు టెరిలిన్ స్లాక్ తీసుకొంటా నన్నారుగా? తీసుకున్నారా?' అంటూ పాకెట్టు విప్పింది. లేత ఆకుపచ్చ రంగు టెర్లిన్ చీర. దానిపైకి అదే రంగు బ్లౌజ్ పీస్. దాన్ని చూసి "ఏమిటండీ యిది" అంటూ సారధి వైపు చూసింది. "ఎట్లా వుంది మన సెలక్షన్?" అంటూ తల ఎత్తి చూశాడు బూటు లేసులు విప్పుకొంటున్న సారధి. "బాగానే వున్నది. కాని మా అందరికీ తీసుకొని మీరు తీసుకోలేదేం? నా మూలంగా మీరు మానేశారన్నమాట.." అంటూ చిన్నబుచ్చుకున్న లక్ష్మి ముఖాన్ని తన చూపుడు వేలితో పైకెత్తి.. "చూడు లక్ష్మీ! పిల్లలు. నీవు - సంతోషంగావుంటే నాకు వేరే ఏం కావాలి చెప్పు. అయినా పండుగలకి క్రొత్త బట్టలు కట్టుకోవడం సరదా మీ ఆడవాళ్ళకి. పిల్లలకి. నేను ఏదివేసుకొన్నా పండుగ వెళ్ళిపోతుంది. ఈ సారి నెలలో నేను తీసుకుంటాను." అంటూ నడుంచుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు "మీరెంత మంచివారండీ." అంటూ సారధి కళ్ళలో కళ్ళు కలపలేక తల దించుకుంది. "ఆ. నిజంగానే. మీ హూండీ ఓనర్ కన్నా మంచివాణ్ణా?" అన్న సారధి మాటలకు నవ్వకుండా వుండలేక పోయింది లక్ష్మి. ●

పరుగులెత్తె ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేకతలను సృష్టించుకున్న సుల్ జోన్ టూ-వే టెక్స్ రైజ్‌డ్ × టెక్స్‌రైజ్‌డ్ పోలియస్టరు సూటింగ్స్ లకు, షర్టింగ్సులకు దయచేయండి.

KANTA CHAP

బోంబే డయింగ్ షోరూం,

'శ్రీ లక్ష్మి', యం.జి. రోడ్, కొత్తగూడెం.

**WANTED**

Technical Board of Education వారిచే Recognise చేయబడిన Agriculture Lower గ్రేడునందు శిక్షణపొంది Field Asst Sub Asst Field Man Field Supervisors గా ఉద్యోగములు పొందుట 7th Pass to Degree వరకు చదివినవారు క్రింది అడ్రసుకు 10 రోజులలోపు 3/- MO చేసి అప్లికేషన్ పొందవచ్చును. ఉచిత పుస్తకములు, హాస్టలు వసతి గలదు. స్కాలర్ షిప్ 350/- ఇవ్వబడును. స్టయిఫండు. ST., S.C B.C వారికి ప్రత్యేక వసుపాయములు గలవు.

**Principal**
A. P. Agro-Technical Training Centre,
Raitupet, Nandigama-521 185 Krishna (Dt).

తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల మంది విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అవి ఎంత బాగా తెలిసేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాటి చూడండి, ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

ఋణం

వ్యాపారాభివృద్ధి కోనం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

SUPREME CORPORATION (BANKERS)
F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY- 400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో